క్లుప్తంగా

కళాశాలలో ఉచిత దంత వైద్యశిబిరం



పొదలకూరు: స్థానిక ప్రభుత్వ జూనియర్ కాలేజీలో మంగళవారం ఉచిత దంత వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఆర్ఆర్ దంత వైద్యశాల డాక్టర్లు చక్రపాణి, షర్మిల విద్యార్థులకు పరీక్షలను నిర్వహించి జాగ్రత్తలు వివరించారు. మందులు, టూత్‌పేస్టులు అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ లక్ష్మీనారాయణ, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

సాతో షహీద్ దర్గాలో సందడి



కొడవలూరు: మండలంలోని గండవరం సాతో షహీద్ దర్గాలో రొట్టెల పండగ సందడి మంగళవారం నెలకొంది. జిల్లాలోని వివిధ ప్రాంతాల వారితో పాటు ఇతర జిల్లాలు, కర్ణాటక, తమిళనాడు నుంచి భక్తులు వచ్చి రొట్టెలొదిలారు. దర్గా వద్ద అన్నదానాన్ని ఏలూరుకు చెందిన అహ్మద్ ఖాజా ఆధ్వర్యంలో నిర్వహించారు. దాతను దర్గా కమిటీ సభ్యులు సత్కరించారు. దర్గా కమిటీ చైర్మన్, సెక్రటరీ, కోశాధికారులు అబ్దుల్ రషీద్, సందానీబాషా, యస్దానీ పర్యవేక్షించారు.

పోలేరమ్మకు ప్రత్యేక పూజలు



ప్రత్యేకాలంకరణలో పోలేరమ్మ

మనుబోలు: మనుబోలు కోదండరామపురంలో ఉన్న పోలేరమ్మ ఆలయంలో ఆషాడమాసం మొదటి మంగళవారాన్ని పురస్కరించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అర్చకుడు శ్రీనివాసులు అమ్మవారికి అభిషేకం నిర్వహించారు. దేవి ఖడ్గమాలార్చన, కుంకుమ పూజలు చేశారు. ఈ కార్యక్రమానికి ఉభయదాతలుగా వేముల గోపి, తులసి ధరణి వ్యవహరించారు.

పారిశుధ్య పనుల పరిశీలన



కొడవలూరు: మండలంలోని యల్లాయపాళెం మజరా ఎన్టీఆర్ గిరిజన కాలనీలో పారిశుధ్య పనులను జెడ్పీ సీఈఓ మోహన్‌రావు మంగళవారం పరిశీలించారు. చెత్తను పారిశుధ్య సిబ్బంది సేకరిస్తున్న విధానమై ఇంటింటికీ వెళ్లి ఆరాతీశారు. స్థానిక నీటి ట్యాంక్‌ను పరిశీలించి రోజూ క్లోరినేషన్ చేయాలని ఆదేశించారు. చెత్తతో సంపద కేంద్రాన్ని పరిశీలించి వెంటనే వినియోగంలోకి తేవాలని సూచించారు. గ్రామంలో పారిశుధ్యం పది రోజుల్లో మెరుగుపడాలని, లేని పక్షంలో చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ఎంపీడీఓ వెంకటసుబ్బారావు, ఈఓపీఆర్డీ మహేశ్వరి, పంచాయతీ కార్యదర్శి మాల్యాద్రి, మండల రిసోర్స్ కోఆర్డినేటర్ మనోజ్‌కుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌సీసీకి విద్యార్థుల ఎంపిక



ఇందుకూరుపేట: మండలంలోని కొత్తూరు జెడ్పీ ఉన్నత పాఠశాలలో 10 నేషనల్ యూనిట్ ఎన్‌సీసీ ఎంపికలను మంగళవారం ఇర్వహించారు. ఎన్‌సీసీ పీఓ లక్ష్మణ్‌కుమార్, బాదల్ పాండా హాజరై 52 మంది విద్యార్థులను ఎంపిక చేశారు. ప్రధానోపాధ్యాయుడు మల్లికార్జున, వ్యాయామ ఉపాధ్యాయుడు ఆరోరా తదితరులు పాల్గొన్నారు.

బీఎల్‌ఓలకు శిక్షణ

కొడవలూరు: మండలంలోని 50 మంది బీఎల్వోలకు శిక్షణ కార్యక్రమాన్ని స్థానిక ఎంపీడీఓ కార్యాలయ సమావేశ మందిరంలో మంగళవారం నిర్వహించారు. ఓటర్ల జాబితా నిర్వహణపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా ఏఎల్ఎంటీ రామ్మోహన్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ స్ఫూర్తిరెడ్డి మాట్లాడారు. శిక్షణలో సూచించిన నిబంధనల మేరకు ఓటర్ల జాబితాను నిర్వహించాలని కోరారు. ఎన్నికల డీటీ సురేష్‌బాబు, సీనియర్ సహాయకుడు రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

చెలరేగిన పచ్చమూకలు

కోవూరు: దివంగత సీఎం వైఎస్సార్ జయంతిని పురస్కరించుకొని కోవూరులోని రుక్మిణీ కల్యాణ మండపం, బజార్ సెంటర్, మైథిలీ సెంటర్, సాయిబాబా మందిరం తదితర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను పచ్చమూకలు చించేశాయి. వేమిరెడ్డికి సంబంధించిన వారే ఈ దారుణానికి ఒడిగట్టారని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు ఆరోపించారు.

ఘనంగా వైఎస్సార్ జయంతి



కొడవలూరు: నార్తురాజుపాళెంలో మాట్లాడుతున్న వీరి చలపతిరావు

కొడవలూరు: పేదలు విదేశాలకెళ్లి ఉన్నత విద్యనభ్యసించేలా చేసిన మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి అని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి వీరి చలపతిరావు కొనియాడారు. వైఎస్సార్ జయంతిని పురస్కరించుకొని నార్తురాజుపాళెం కూడలిలోని ఆయన విగ్రహానికి పూలమాల వేసి మంగళవారం నివాళులర్పించారు. అనంతరం కేక్‌ను కట్ చేశారు. ఎంపీపీ గాలి జ్యోతి, సర్పంచ్‌లు సుప్రియ, రంగారెడ్డి, రమేష్, ఎంపీటీసీలు అనిల్ కుమార్‌రెడ్డి, ప్రసాద్, పార్టీ మండలాధ్యక్షుడు చిమటా శేషగిరి, నేతలు కొండా శ్రీనివాసులురెడ్డి, అడపాల మోహనకృష్ణ, మాణిక్యరావు తదితరులు పాల్గొన్నారు.

⇨ **కోవూరు:** మండలంలోని సాయిబాబా మందిర సమీపం, మైథిలీ సెంటర్లలోని వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు రొట్టెలు, పండ్లు, మిఠాయిలను పంపిణీ చేశారు. పార్టీ మండల కన్వీనర్ అనూప్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు శ్రీలత, మండల ఉపాధ్యక్షుడు నరసింహులురెడ్డి, ప్రసాద్, నలబోలు సుబ్బారెడ్డి, రామిరెడ్డి మల్లికార్జునరెడ్డి, దినేష్‌రెడ్డి, హరిప్రసాద్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, హరిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

⇨ **బుచ్చిరెడ్డిపాళెం రూరల్:** పట్టణంలోని బస్టాండ్ సెంటర్ వద్ద గల వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పార్టీ పట్టణ, రూరల్ కన్వీనర్లు షాహుల్, చెర్లో సతీష్‌రెడ్డి, నేతలు కోడూరు మధుసూదన్‌రెడ్డి, యానాదిరెడ్డి మాట్లాడారు. మాజీ మంత్రి నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి ఇంటిపై దాడిని ఖండించారు.

⇨ **ఇందుకూరుపేట:** వైఎస్సార్ జయంతి వేడుకలను మండలంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహాలు, చిత్రపటాలకు నివాళులర్పించారు.

⇨ **వెంకటాచలం:** వైఎస్సార్‌ను తెలుగు రాష్ట్రాల ప్రజలు ఎన్నటికీ మరువలేరని పలువురు నేతలు అన్నారు. మంగళవారం మండలంలోని సర్వేపల్లిలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ కొణిదెన మోహన్‌నాయుడు ఆధ్వర్యంలో వైఎస్సార్ జయంతిని నిర్వహించారు. రాజన్న విగ్రహానికి పూలమాల వేసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ రాజశేఖరరెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలు పేదల జీవితాల్లో వెలుగులు నింపాయన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు వేమారెడ్డి రఘునందన్‌రెడ్డి, శివకుమార్‌రెడ్డి, రాపూరు అంకయ్య, జిల్లా నాయకులు ఆరుగుంట ప్రభాకర్‌రెడ్డి, ఈపూరు రజనీకాంత్‌రెడ్డి, కొణిదెన విజయభాస్కర్ నాయుడు, కట్టంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, ఆరుగుంట జగదీష్‌రెడ్డి, మంచు శ్రీనివాసులునాయుడు, అడపాల ఏడుకొండలు, గుమ్మా మోహన్, కిశోర్‌రెడ్డి, డేగా శ్రీనివాసులు, మందల పెంచలయ్య, ఉప్పు భూపయ్య తదితరులు పాల్గొన్నారు.

⇨ **పొదలకూరు:** పట్టణంలోని పంచాయతీ బస్టాండ్‌లో మంగళవారం వైఎస్సార్ జయంతిని నిర్వహించారు. రాజన్న చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. కేక్ కట్ చేశారు. అనంతరం ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్పత్రుల్లో రోగులకు పండ్లు, రొట్టెలను అందజేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు తెనాలి నిర్మలమ్మ, మాజీ ఎంపీపీ కోనం చినబ్రహ్మయ్య, పార్టీ మండలాధ్యక్షుడు పెదమల్లు రమణారెడ్డి, నాయకులు ఎస్‌కే అంజాద్, జి.శ్రీనివాసులు, జి.వేణుగోపాల్‌రెడ్డి, వి.దయాకర్‌రెడ్డి, బీపీ నారాయణరెడ్డి, పి.శంకర్, రామకోటారెడ్డి, కోటేశ్వరరావు, వి.గణేష్‌రెడ్డి, కె.రామిరెడ్డి, రామ్‌ప్రసాద్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

⇨ మండలంలోని మొగళ్లూరులో వైఎస్సార్ విగ్రహానికి నాయకులు, అభిమానులు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పంచిపెట్టారు. కార్యక్రమంలో సర్పంచ్ ఆకుల లక్ష్మి, ఎంపీటీసీ సీహెచ్ విజయలక్ష్మి, నాయకులు అంకిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

⇨ వైఎస్ రాజశేఖరరెడ్డిపై అభిమానం ఎల్లలు దాటింది. మండలంలోని మొగళ్లూరు చుట్టుపక్కల గ్రామాలకు చెందిన ఇంజినీరింగ్ విద్యార్థులు తిరుచ్చిలో వైఎస్సార్ జయంతిని ఘనంగా నిర్వహించారు. యూనివర్సిటీలో కేక్ కట్ చేశారు.

⇨ మండలంలోని కల్యాణపురం గ్రామంలో యువకులు కేక్ కట్ చేశారు. వైఎస్సార్ చేపట్టిన సంక్షేమం, అభివృద్ధి పథకాలను వివరించారు.

⇨ **ముత్తుకూరు(పొదలకూరు):** మండల కేంద్రం ముత్తుకూరులో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు వైఎస్సార్ జయంతిని మంగళవారం నిర్వహించారు. ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వైఎస్సార్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి గురించి ఎంపీపీ గండవరం సుగుణమ్మ మాట్లాడారు.

⇨ **తోటపల్లిగూడూరు:** మండలంలో వైఎస్సార్ జయంతిని నిర్వహించారు. పార్టీ నాయకులు స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఉన్న రాజన్న విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి చిల్లకూరు సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ 2004 – 09 మధ్య రాష్ట్రంలో వైఎస్సార్ సాగించిన పాలన స్వర్ణయుగమన్నారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తండ్రి అడుగుజాడల్లో నడిచి రాష్ట్రంలో సంక్షేమ పాలన సాగించారన్నారు. నేటి కూటమి పాలన అబద్ధాలు, అరాచకాలతో సాగుతోందన్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ ఉప్పల శంకరయ్యగౌడ్, జెడ్పీటీసీ సభ్యులు ఎంబేటి శేషమ్మ, నాయకులు టంగుటూరు పద్మనాభరెడ్డి, మన్నెం సుబ్రహ్మణ్యం గౌడ్, దువ్వూరు గంగాధర్‌రెడ్డి, చిల్లకూరు ప్రవీణ్‌రెడ్డి, మన్నెం చిరంజీవుల గౌడ్, తలమంచి సురేంద్ర బాబు, తూపిలి ఉదయ్‌కుమార్‌రెడ్డి, తిరవళ్లూరు ఈశ్వరయ్య, ఎంబేటి సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

⇨ **మనుబోలు:** వైఎస్సార్ జయంతిని మండల కేంద్రమైన మనుబోలులో మంగళవారం నిర్వహించారు. ఆయన విగ్రహానికి పార్టీ నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమాలలో ఎంపీపీ గుండాల వజ్రమ్మ, నాయకులు బొమ్మిరెడ్డి హరగోపాల్‌రెడ్డి, మన్నెమాల సాయిమోహన్‌రెడ్డి, కడివేటి చంద్రశేఖర్‌రెడ్డి, ముంగర రవీంధర్‌రెడ్డి, దాసరి భాస్కర్‌గౌడ్, కంచి మణి, ఏలూరు భాస్కర్‌రెడ్డి, దువ్వూరు సుధాకర్‌రెడ్డి, తుపాకుల గిరి, చల్లా నవకోటి, చలగల దయాకర్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



వెంకటాచలం: నివాళులర్పించిన నాయకులు



బుచ్చిరెడ్డిపాళెం రూరల్: బస్టాండ్ సెంటర్‌లో..



ఇందుకూరుపేట: కుడితిపాళెంలో..



పొదలకూరు: కేక్ కట్ చేసిన నాయకులు, కార్యకర్తలు



కోవూరులో..



ముత్తుకూరు: నివాళులర్పిస్తున్న నేతలు



తోటపల్లిగూడూరులో..



పొదలకూరు: కేక్ కట్ చేసిన విద్యార్థులు



పొదలకూరు: మొగళ్లూరులో..



మనుబోలులో..

బాల్య వివాహాలను అడ్డుకోవాలి



మాట్లాడుతున్న సూపర్‌వైజర్

పొదలకూరు: ఎవరైనా బాల్యవివాహాలు చేస్తుంటే అడ్డుకుని సమాచారం అందజేయాల్సిందిగా ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సీహెచ్ ఆదినారాయణమ్మ పేర్కొన్నారు. మండలంలోని సూరాయపాళెం గ్రామంలో బాల్య వివాహాలు, లైంగిక వేధింపులపై అవగాహన సదస్సును మంగళవారం నిర్వహించారు. బాల్య వివాహాలు చేస్తే రూ.2 లక్షల జరిమానా, రెండేళ్ల జైలు శిక్ష పడుతుందన్నారు. కార్యక్రమంలో న్యాయవాది మంజుల, కౌన్సిలర్ జ్యోత్స్న, శారద, ఎంఎస్‌కే సంపూర్ణ, చంద్రకళ, సునీత, జ్యోతి, అనసూయ, మస్తానమ్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రసన్న ఇంటిపై దాడి హేయం



ఇంటిని పరిశీలిస్తున్న ఆనం విజయకుమార్‌రెడ్డి, అరుణమ్మ

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట): రాష్ట్ర రాజకీయాల్లో నెల్లూరుకు ప్రత్యేకమైన స్థానం ఉందని, అలాంటి చోట మాజీ మంత్రి నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి నివాసంపై దాడులు చేయడంతో జిల్లా రాజకీయాలకు చెరగని మచ్చ పడిందని ఆత్మకూరు మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు. ప్రసన్నను నగరంలోని ఆయన నివాసంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉదయగిరి నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి, జిల్లా నేతలతో కలిసి మంగళవారం పరామర్శించిన అనంతరం విక్రమ్‌రెడ్డి మాట్లాడారు. రాజకీయాల్లో విమర్శలు, ప్రతి విమర్శలు సహజమని, విమర్శ చేసినంత మాత్రన ఇలా దాడులు చేయించడం ఎంతవరకు సబబో ఆలోచించుకోవాలని హితవు పలికారు. ఇంట్లోని సామగ్రిని ధ్వంసం చేశారని, కారును బోల్తా కొట్టించారంటే ఎంత మంది దాడికి వచ్చి ఉంటారో అర్థమవుతోందని చెప్పారు.



మాట్లాడుతున్న విక్రమ్‌రెడ్డి

పరామర్శ

మాజీ మంత్రి నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డిని నగరంలోని ఆయన నివాసంలో జెడ్పీ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు రూరల్ నియోజకవర్గ సమన్వయకర్త ఆనం విజయకుమార్‌రెడ్డి మంగళవారం పరామర్శించారు. దాడి ఘటనను అడిగి తెలుసుకున్నారు. అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

అరాచక పాలనకు గుణపాఠం తప్పదు



భాస్కర్‌గౌడ్‌ను అభినందిస్తున్న హరగోపాల్‌రెడ్డి

మనుబోలు: కూటమి ప్రభుత్వ అరాచక పాలనకు ప్రజల నుంచి గుణపాఠం తప్పదని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి దాసరి భాస్కర్‌గౌడ్ అన్నారు. ఆయనకు పదవి వచ్చిన సందర్భంగా నాయకులు మంగళవారం కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో భాస్కర్‌గౌడ్ మాట్లాడారు. సర్వేపల్లి నియోజకవర్గంలో కాకాణి గోవర్ధన్‌రెడ్డి వల్లే పార్టీ బలోపేతమైందన్నారు. కోర్టులపై తమకు నమ్మకముందని, అక్రమ కేసుల నుంచి కాకాణి కడిగిన ముత్యంలా త్వరలోనే బయటపడతాడన్నారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ వజ్రమ్మ, నాయకులు బొమ్మిరెడ్డి హరగోపాల్‌రెడ్డి, కడివేటి చంద్రశేఖర్‌రెడ్డి, ముంగర రవీంధర్‌రెడ్డి, కేవీఆర్ గౌడ్, కోటేశ్వరగౌడ్, దయాకర్, గిరి, పార్థా తదితరులు పాల్గొన్నారు.

నేడు అధికారులకు శిక్షణ

పొదలకూరు: మండల స్థాయి అధికారులు, సచివాలయ ఉద్యోగులకు బుధవారం ఉదయం 10 గంటలకు స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఒకరోజు శిక్షణా కార్యక్రమం జరుగుతుందని ఎంపీడీఓ డీవీ నరసింహారావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పంచాయతీ అడ్వాన్స్ ఇండెక్స్‌పై శిక్షణ ఉంటుందని, అధికారులు విధిగా హాజరుకావాలని ఆదేశించారు.

ఎంపీడీఓ కార్యాలయంలో..

బుచ్చిరెడ్డిపాళెం రూరల్: మండలాభివృద్ధి తదితర అంశాలపై శిక్షణ కార్యక్రమాన్ని స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో బుధవారం నిర్వహించనున్నామని ఎంపీడీఓ నారాయణరెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సచివాలయ డిజిటల్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది హాజరుకావాలని కోరారు.

రాజయ్య సేవలు మరువలేనివి

బుచ్చిరెడ్డిపాళెం రూరల్: సీఐటీయూ మండల నేత పాశం రాజయ్య సేవలు మరువలేనివని పలువురు పేర్కొన్నారు. మండలంలోని పెనుబల్లికి చెందిన రాజయ్య సోమవారం మృతిచెందారు. మంగళవారం ఆయన భౌతికకాయంపై యూనియన్ జెండా కప్పి నివాళులర్పించారు.

ఎమ్మెల్యే పర్యటన

పొదలకూరు: పొదలకూరు పంచాయతీ పరిధి చిట్టేపల్లి గ్రామ రైతుల పొలాల్లో ఉద్యాన శాఖ ద్వారా మంగళవారం సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి మొక్కలను నాటారు. వీర అభయాంజనేయస్వామి దేవస్థానంలో విశేష పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో డ్వామా పీడీ గంగాభవాని, జిల్లా ఉద్యానాధికారి సుబ్బారెడ్డి, మాజీ ఎమ్మెల్యే కొమ్మి లక్ష్మయ్యనాయుడు తదితరులు పాల్గొన్నారు.

జూనియర్ కళాశాలలో వైద్య శిబిరం



విడవలూరు: స్థానిక పీఆర్ఆర్ – వీఎస్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉచిత వైద్య శిబిరాన్ని ఎన్నెస్సెస్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. వైద్య పరీక్షలను విడవలూరు పీహెచ్‌సీ సిబ్బంది నిర్వహించి.. రక్తహీనత ఉన్న విద్యార్థులకు మందులను అందజేశారు. ప్రిన్సిపల్ దీన్‌దయాళ్, ల్యాబ్ టెక్నీషియన్ శాంతి, ఎమ్మెల్‌హెచ్‌పీలు కీర్తి, సుజాత, ఝాన్సీ, ఆశ సిబ్బంది నాగమణి, మానస తదితరులు పాల్గొన్నారు.

కసుమూరులో భక్తుల కోలాహలం



దర్గాలో భక్తుల ప్రార్థనలు



ప్రధాన రోడ్డుపై నిలిచిన ట్రాఫిక్

వెంకటాచలం: మండలంలోని కసుమూరులోని మస్తాన్‌వలీ దర్గాకు మంగళవారం కూడా భక్తులు పోటెత్తారు. ఈ నేపథ్యంలో ట్రాఫిక్ సమస్య ఏర్పడింది. ప్రధాన రోడ్డు మార్గంలో వాహనాలు అడ్డదిడ్డంగా నిలిపివేయడంతో రాకపోకలు సాగించేందుకు భక్తులు ఇబ్బందులు పడ్డారు. దర్గాకు కిలోమీటర్ దూరం అవతల వాహనాలు పార్కింగ్ చేయాల్సి ఉన్నా.. కొందరు సమీపానికి తీసుకురావడంతో ట్రాఫిక్ స్తంభించింది. మధ్యాహ్నం ఈ సమస్య తీవ్రంగా మారడంతో కొందరు భక్తులు వెళ్లిపోయారు. దుకాణాల నిర్వాహకుల ఆక్రమణల కారణంగా రాకపోకలకు ఇబ్బంది పడుతున్న పరిస్థితి ఉంది.

రాయితీపై పచ్చిరొట్ట విత్తనాలు



విడవలూరులో..



కొడవలూరు: యల్లాయపాళెంలో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో అధికారులు

కొడవలూరు: మండలంలోని అన్ని రైతు సేవా కేంద్రాల్లో పచ్చిరొట్ట విత్తనాలను రాయితీపై ఇస్తున్నామని, దీన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఏఓ విజయలక్ష్మి సూచించారు. మండలంలోని యల్లాయపాళెంలో మంగళవారం నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. విత్తనాలు అవసరమైన రైతులు వీఏఏను సంప్రదించి 50 శాతం రాయితీపై పొందొచ్చని చెప్పారు. కౌలు రైతులు సంబంధిత వీఆర్వోను సంప్రదించి సీసీఆర్ కార్డులను చేయించుకోవాలని సూచించారు. ఏఈఓ వెంకట్రావు, వీఏఏ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

⇨ **విడవలూరు:** మండలంలోని దండిగుంట, రామచంద్రాపురంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల వ్యవసాయాధికారి లక్ష్మి, వీఏఏలు వెన్నెల, ప్రవీణ్, తమీమ్ తదితరులు పాల్గొన్నారు.

⇨ **మనుబోలు:** రైతులు తమ పొలాల్లో జీలుగ, పిల్లిపెసర లాంటి పచ్చిరొట్ట పంటలు సాగు చేయడం ద్వారా నేల సారాన్ని కాపాడుకోవచ్చని మండల వ్యవసాయాధికారి వెంకటకృష్ణయ్య అన్నారు. గురివిందపూడి, చెరుకుమూడి గ్రామాలలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాస్త్రీయ పద్ధతుల్లో వ్యవసాయం చేస్తే రైతులు అధిక లాభాలు గడించవచ్చని తెలిపారు.

⇨ **తోటపల్లిగూడూరు:** మండలంలోని చిన్నచెరుకూరు, ఇస్కపాళెం గ్రామాల్లో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాలు జరిగాయి. ఈ సందర్భంగా మండల వ్యవసాయాధికారిణి శిరీషారాణి మాట్లాడుతూ రైతులు అధిక దిగుబడులు సాధించాలంటే సరైన యజమాన్య పద్ధతులు పాటించాలన్నారు. 50 శాతం సబ్సిడీపై అందిస్తున్న పచ్చిరొట్ట ఎరువులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సీజన్‌లో ఎన్ఎల్ఆర్ 3238, ఎన్ఎల్ఆర్ 3648 వంటి వరి రకాలను ఎంపిక చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ శాస్త్రవేత్తలు పరమశివ మధుసూదన్, సమీరా, సహాయకులు శివకుమార్, షర్మిల, సిబ్బంది పాల్గొన్నారు.

బీమాను నమోదు చేసుకోండి

కోవూరు: పడుగుపాడు, కోవూరు – 3 గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమాలను మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయాధికారి రజని మాట్లాడారు. వరి పంట వేసిన రైతులు బీమాను నమోదు చేసుకోవాలని సూచించారు. సహాయకులు మౌనిక, రాజశేఖర్, వీఏఏ రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మ్యారేజ్ మీడియేటర్స్ అసోసియేషన్ ఆత్మీయ సమావేశం

కోవూరు: కోవూరు నియోజకవర్గ మ్యారేజ్ మీడియేటర్స్ అసోసియేషన్ నూతన కమిటీ ఆత్మీయ సమావేశాన్ని స్థానిక సీపీఎం కార్యాలయంలో మంగళవారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు గున్నం శ్రీనివాసులు హాజరయ్యారు. అసోసియేషన్ కోవూరు అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ప్రసన్నలక్ష్మి, ఉమా, జిల్లా ఉపాధ్యక్షుడు సుందరయ్య, నియోజకవర్గ ఇన్‌చార్జిలు నరసింహారావు, కృష్ణ, మండలాధ్యక్షుడు శ్రీనివాస్, చెన్నయ్య, భారతి తదితరులు పాల్గొన్నారు.

⇨ మ్యారేజ్ మీడియేటర్ల పేరుతో కొందరు మోసాలకు పాల్పడుతున్నారని, వీరిపై చర్యలు చేపట్టాలని గున్నం శ్రీనివాస్ కోరారు. ఈ మేరకు సీఐ సుధాకర్‌రెడ్డి, ఎస్సై రంగనాథ్‌గౌడ్‌కు వినతిపత్రాలను అందజేశారు.